సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,8 ఫిబ్రవరి 2024



# నర్సాపురం పార్లమెంటు సీటు దళిత క్రైస్తవులకు ఇవ్వాలి

### వైసీపీతో సహా అన్ని రాజకీయ పార్టీలకు నేతల వినతి



**భీమవరం, మేజర్ న్యూస్:** నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా దళిత క్రైస్తవులకు సీటు కేటాయించాలని దళిత సంఘాల రాష్ట్ర నాయకులు గంటా సుందర్ కుమార్, భీమవరం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు యేలేటి న్యూటన్ డిమాండ్ చేశారు. భీమవరం గునుపూడిలోని రాజ్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నరసాపురం పార్లమెంట్ లో దళితులకు దళిత క్రైస్తవులకు ఒక్క రిజర్వ్ సీటు లేదని, దళితులకు గానీ దళిత క్రైస్తవులకు గానీ కేటాయించాలని, అన్ని పార్టీలతో పాటు వైఎస్సార్ సిపి పార్టీకి కూడా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. రాజ్యాంగ బద్దంగా రావాల్సిన రిజర్వేషన్స్ మాత్రమే మేము అడుగుతున్నామని, దళితులు దళిత క్రైస్తవులు వైఎస్సార్ సిపి జెండాలు మోస్తున్నారని, జెండాలు మోసే వారిగానే మిగిలిపోతున్నారని ఆయనఅవేదన వ్యక్తం చేశారు. 2014 ఎన్నికల్లో వైసిపికి దళితులు, దళిత క్రైస్తవులు అండగా నిలిచారని తెలిపారు.స్పందించని పక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా నరసాపురం స్థానం నుండి పోటీ చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో గుడిపాటి శాంత రావు దళిత నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు ముమ్మరం

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం




**ఏలూరు,మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా ప్రమాదాలు జరగడానికి గలకారణాలను అధ్యాయనంచేసి నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి అవసరమైన చర్యలపై జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ పోలీసు, ఆర్ అండ్ బి, రవాణా, జాతీయ రహదారుల అధికారులు జాయింట్ తనిఖీచేసి రోడ్డు ప్రమాదాలు జరగడానికి దారితీసిన గత కారణాలను అధ్యాయనం చేసి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గత ఏడాది 636 వివిధ రోడ్డు ప్రమాదాలు జరగ్గా వాటి మూలంగా 284 మంది మరణించారని మరో 617 మంది గాయాలబారిన పడ్డారన్నారు.అదే విధంగా వీటిలో 203 స్కూటర్ యాక్సిడెంట్లు కాగా వాటిలో 107 మంది హెల్మెట్లు ధరించకుండా ప్రమాదానికి గురైనవారు ఉన్నారన్నారు. హెల్మెట్లు ధారణపై ప్రత్యేక చర్యలు చేపట్టి తొలిగా సున్నితంగా హెచ్చరించి తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విషయంపై మరింత చైతన్యం తీసుకురావాలన్నారు. బిఐఎస్ నాణ్యతగల హెల్మెట్ లను ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారి డివైడర్లపై పెంచే మొక్కలకు నీటిసరఫరాకు వినియోగించే ట్యాంకర్లకు కిలో మీటరులోపు నుంచి భద్రతకోన్స్ వినియోగించడం లేదా డ్రిప్ సదుపాయం కల్పించడం చర్యలు తీసుకోవాలన్నారు. అలా కాకుండా ప్రమాదాలకు అస్కారం కలిగించేరీతిలో వ్యవహరిస్తే కేసు నమోదు చేయాలన్నారు. జిల్లాలో భీమడోలు ప్రాంతంలో ట్రామాసెంటర్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాధనలను వైద్య ఆరోగ్యశాఖకు యుద్ధప్రాతిపధికపై సమర్పించాలని డిసిహెచ్ ను కలెక్టర్ ఆదేశించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో పోలీసు, రవాణ శాఖ ఆధ్వర్యంలో బోర్డర్ చెక్ పోస్టులు తదితర అంశాలపై ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ డి. మేరి ప్రశాంతి మాట్లాడుతూ రహదారి భద్రత అందరి బాధ్యతగా గుర్తెరగాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలతోపాటు ప్రతి ఒక్కరూకూడా రోడ్డు నిబంధనలు తు.చ తప్పక పాటిస్తే ప్రమాదాలు నివారించడంతో పాటు కొన్ని ప్రాణాలను కాపాడుకోగలుతామన్నారు.

జిల్లాపరిధిలోనిపలు ప్రమాదా లకు అస్కారం కలిగియున్న ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు తాత్కాలిక, ధీర్ఘకాలిక నివారణకు ముందుకురావాలన్నారు.ఆర్అండ్బి ఎస్ఇ జాన్ మోషే మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రోడ్లకు పడిన గుంతలను పూర్తిచేసే పనులను రూ. 30 కోట్లతో చేపట్టి మార్చి15నాటికి పూర్తి చేస్తామని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఉప రవాణా కమీషనరు ఎస్.శాంతకుమారి మాట్లాడుతూ హిట్అండ్రన్ ప్రమాదాలకు సంబంధించి మరణించిన వారికి రూ.2లక్షలకు, గాయాలు పడినవారికి రూ.50వేలకుపరిహారం పెంచడం జరిగిందన్నా రు. సమావేశంలో ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి, డిసిహెచ్ఎస్ పాల్ సతీష్, మున్సిపల్ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ మోషే, ఏలూరు డిఎస్పీ కె. శ్రీనివాసరావు, ఆర్టిఓలు కె. శ్రీహరి, ఎండి మధాని, ఎంవిఐలు కెవిఎస్ ప్రసాద్, జి. ప్రసాదరావు, పలువురు జాతీయ రహదారి అధికారులు, పాల్గొన్నారు.

# నరసాపురం ఎవరి పరం

## -బరిలో నిలిచేది ఎవరో?

- కొత్తపల్లి,కొవ్వలి ముమ్మర ప్రయత్నాలు
- సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం
- పార్టీ క్యాడర్‌లలో అయోమయం



**నర్సాపురం,మేజర్ న్యూస్:**మరికొద్ది రోజుల్లో జరుగనున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా అన్ని రాజకీయ పార్టీలు సీట్ల కేటాయింపు కోసం దృష్టి సారించాయి. మరొకపక్క కొన్ని పార్టీలు పొత్తుల విషయమై మల్లగుల్లాలు పడుతున్నాయి. ప్రధాన పార్టీల్లో టిక్కెట్లు ఆశిస్తున్న నాయకుల అనుచర గణం సీటు తమ నాయకుడిదేనంటూ విస్తృత ప్రచారం చేస్తూ పార్టీ క్యాడర్లో అయోమయాన్ని మరింత పెంచేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ప్రస్తుత ఎమ్మెల్యే, వైయస్సార్సీపీ సమన్వయకర్తగా ముదునూరి ప్రసాదరాజుకొనసాగుతున్నారు.ఈయననురానున్న ఎన్నికల లో పార్టీ అధిష్టానం పాలకొల్లు అసెంబ్లీ లేదా నరసాపురం పార్లమెంటు కు బరిలో దించుతారని ప్రచారం జరుగుతుంది. నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్తగా వైయస్సార్సీపి నర్సాపురం పార్లమెంటు, పాలకొల్లు సమన్వయకర్తలుగా గూడూరి ఉమాబాల గుడాల గోపి లను వైఎస్ఆర్సిపి ప్రకటించిన విషయం తెలిసిందే.అయినప్పటికీ ఈ రెండు స్థానాల్లో ఒకచోట ముదునూరి పోటీ చేయడంఖాయంఅంటూ విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. ఇక తెలుగుదేశం పార్టీ విషయానికి వస్తే ఆ పార్టీ నర్సాపురం ఇన్ చార్జిగా పొత్తూరి రామరాజు వ్యవహరిస్తున్నారు. ఈయనను భవిష్యత్తులో ఎమ్మెల్సీగా పంపుతారని ప్రచారం. గడచిన ఎన్నికలలో నరసాపురం నియోజకవర్గంలో రెండవ స్థానంలో నిలిచిన జనసేన పార్టీ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ ఈ ఎన్నికలలో పెదన అభ్యర్థిగా పోటీచేయనున్నారని, అలాకానిపక్షంలో ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తారని ప్రచారం జోరందుకుంది.ఇదిలాఉండగానరసాపురం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, ఎన్నారై, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన నాయుడు ఈ ఎన్నికలలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పట్టుదలగా సీటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈ నాయకుల అనుచర వర్గం చేస్తున్న ప్రచారం ప్రకారం తమ నాయకులు ఈ ఎన్నికల బరిలో నిలవడం ఖాయమని చెబుతుండడం పార్టీ క్యాడర్ను అయోమయానికి గురిచేస్తుంది. కొత్తపల్లి సుబ్బారాయుడు ఏ పార్టీకి సంబంధం లేకుండా స్వతంత్రంగా ఉన్నారు. బండారు మాధవ నాయుడు టిడిపిలో ఉన్నారు. వీరివీరి అనుచరులు తమ నాయకులు టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నుంచి ఏదో ఒక పార్టీ తరఫున టిక్కెట్ తెచ్చుకోవడంఖాయమంటున్నారు.ఇకకొవ్వలి నాయుడు విషయానికి వస్తే తమ నాయకుడు దేనికైనా రె”ఢీ” అని ఎన్నికల బరిలో నిలవడంఖాయమని అయనఅనుచరులుఘంటాపదంగా చెబుతున్నారు. కొవ్వలి నాయుడు ప్రస్తుతం టిడిపి ఎమ్మెల్యే టికెట్ కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారని, సర్వేలలో సైతం ఆయనే ముందు వరుసలో ఉన్నారని ఒకవేళ ఏవైనా కారణాలు చూపి టిక్కెట్టు నిరాకరిస్తే తమ నాయకుడికి అనేకదారులు ఉన్నాయని కొవ్వలి అనుచరఘనం ధీమాగా ఉంది. రానున్న ఎన్నికలలో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రస్తుతం వారి పార్టీలలో కొనసాగుతున్న వారికి టిక్కెట్లు ఇస్తారా? లేక వేరే పార్టీలో టిక్కెట్లు దక్కని వారినితమపార్టీలోనికి చేర్చుకుని టిక్కెట్లు కట్టపెడతారా? అనే విషయం తేలాలంటే మరో రెండు వారాలుఈఉత్కంఠను భరించక తప్పదనివిశ్లేషకులు అంటున్నారు.

# సొంతగూటికి ఊదరగొండి చంద్రమౌళి

### వైసీపీలో నవ సమాజ్ పార్టీ విలీనం
### సీఎం సమక్షంలో పార్టీలో చేరిక
### ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌తో కలిసి జగన్‌తో భేటీ



**తాడేపల్లి/ ఏలూరు,సూర్యబ్యూరో :** వైయస్సార్సీపి ఆవిర్భావం నుండి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పార్టీలో పనిచేసి , ఆ తర్వాత నవ సమాజ్ పార్టీ స్థాపించి తెలుగు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహించిన ఊదరగొండి చంద్రమౌళి తిరిగి వైసీపీలో చేరారు. బుధవారం నవ సమాజ్ పార్టీని వైసీపీలో విలీనం చేసి, దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బాయి చౌదరి, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ తో కలిసి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చంద్రమౌళి కలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ం సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడనై, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలో పయనిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విధానాలకు మద్దతు ఇచ్చి, వైసీపీని మరింతగా అభివృద్ధి చేయాలని, తద్వారా నిరుపేదలకు మరింతగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయించాలనే ఆశయంతో వైసీపీలో తిరిగి చేరానని చంద్రమౌళి వెల్లడించారు.

ముఖ్యమంత్రి జగన్ దేశానికే ఆదర్శంగా నిలిచారని, ఏ ముఖ్యమంత్రి ఇన్ని సంక్షేమ పథకాలు పేదల కోసంఅమలు చేయలేదని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా 205 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రాష్ట్రానికి మధ్యలో, విజయవాడకు నడిబొడ్డులో ఉన్న పిడబ్ల్యుడి గ్రౌండ్లో దాదాపుగా 400 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమైన విషయం అన్నారు. అందుకే తాను మళ్ళీ వైసీపీలో చేరాలని, పార్టీని విలీనం చేసి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎం చేయాలనే బృహత్తర కార్యక్రమంలో తాను కూడా పాల్గొనాలని నిర్ణయించుకొని ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ద్వారా సీఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరానని చంద్రమౌళి పేర్కొన్నారు. వైసీపీ ఏ బాధ్యత అప్పగించినా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

కాగా ఏలూరు రూరల్ మండలంలోని మల్కాపురానికి చెందిన ఊదరగొండి చంద్ర మౌళి దళితుల సంక్షేమానికి కృషి చేశారు. పారిశ్రామికవేత్త కూడా అయిన ఆయన ఇకనుండి పార్టీ కార్యకలాపాలు ప్రారంభిస్తానని వెల్లడించారు.

# ఓట్ల తొలగింపునకు ఫారం-7 దరఖాస్తులు

### 0.1 శాతం దాటితే అనుమతి తప్పనిసరి
### రాజకీయ పార్టీల ప్రతినిధులతో
### జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పారం-7 కి ధరఖాస్తులు 0.1 శాతం కన్నా ఎక్కువ వస్తే ఆ ఓట్లను తొలగించాలంటే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అనుమతి తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఓటర్ల జాబితాలోని అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని గౌతమి సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి,కలెక్టరేట్ ఏవోరమాదేవి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నెరుసు నెలరాజ(బిజెపి), పి. ఆదిశేషు(సిపిఎం), ఎస్. బాబూ ప్రసాద్(కాంగ్రెస్), పాలి ప్రసాద్(టిడిపి), తదితరులు హాజరయ్యారు. ఇటీవల విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాపై రాజకీయ పక్షాల పరిశీలనపై కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఫారం-7కి ధరఖాస్తులు 0.1 శాతం లోపు ఉంటే వాటిని పరిశీలించేందుకు జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కమిటీ పరిశీలన అనంతరం సంబంధిత ఓట్ల తొలగింపుకు జిల్లా ఎన్నికల అధికారిగా తాము చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే 0.1 శాతం కన్నా ఎక్కువ వస్తే ఆ ఓట్లను తొలగించాలంటే రాష్ట్ర స్థాయిలో కమిటీ పరిశీలించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఏలూరు జిల్లాలో చింతలపూడి, ఏలూరు, కైకలూరు నియోజకవర్గాల్లో 0.1శాతంకన్నా ఎక్కువ తొలగింపుకురావడం జరిగిందన్నారు. జిల్లాలో తుది ఓటర్ల జాబితా విడుదలనాటికి 16,24,416 ఓట్లు నమోదుకాగా అనంతరం కొత్తగా ధరఖాస్తుచేసిన వాటి పరిశీలన అనంతరం అది 16,25,527కు చేరిందన్నారు. జిల్లాలో జనవరి 23వ తేదీ నుంచి ఇంతవరకు అందిన ధరఖాస్తుల్లో 14,261 ధరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. వాటిలో ఫారం-6 కింద 2821, ఫారం-7 కింద 6587, ఫారం-8 కింద 4853 పరిశీలనలో ఉన్నాయన్నారు. వీటన్నింటిని 10 రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇవి సప్లమెంట్ ఓటర్ల జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు.

జిల్లాకు కొత్తగా వచ్చిన తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎస్ హెచ్ఓలతో కూడిన బృందాన్ని ఆ మండల పరిధిలో రాజకీయపక్షాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించమని ఆదేశించడం జరిగిందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకుఒక పరిచయ కార్యక్రమంగా ఇది దోహదపడుతుందని ఈదృష్ట్యా సదరు సమావేశానికి సంబంధిత గుర్తింపు పొందిన పార్టీల రాజకీయ పక్షాల ప్రతినిధులు హాజరయ్యేలా తెలియజేయాలన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు

**పెదవేగి,మేజర్‌న్యూస్:** పెదవేగిలోని విద్యుత్ ఉపకేంద్రంలో వినియోగదారులకు గురువారం అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నామని ట్రాన్స్కో పెదవేగి ఏడీ పి.శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఉదయం పదకొండు గంటలకు అవగాహనా సదస్సు ఉంటుందని, రైతులు ఈ సమావేశానికి హాజరు కావాలని ఆయన సూచించారు.

రైతులకు సంబందించిన వ్యవసాయ సర్వీసుల రిజిస్ట్రేషన్కు సంబంధించిన అంశంపై అవగాహను ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రజలు జగన్‌ని,'కొట్టు'ని సాగనంపడానికి సిద్ధం



### జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ బొలిశెట్టి

జనసేన కండువా కప్పుకున్న 100మంది వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు

పెంటపాడు, మేజర్ న్యూస్‌బీ జనసేన పార్టీ పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబీ, ఉపాధ్యక్షులు సుంకర యేసు కుమార్ ఆధ్వర్యంలో బొలిశెట్టి శ్రీనివాస్ , తోట గోపిల సమక్షంలో పరిమెళ్ళ గ్రామం నుండి వైఎస్ఆర్ సిపి గ్రామ అధ్యక్షుడు కడియం రాంబాబు గ్రామ 10వ వార్డు మెంబర్ ఆకివీటి మునలయ్య, మాజీ వార్డ్ మెంబర్లు తోట సత్యనారాయణ, జల్లి పెద్దిరాజు మరియు హరిజన పేట అంబేద్కర్ యూత్ నుండి 30 మంది యువకులు మరియు గ్రామంలో వైఎస్ఆర్ సీపి పార్టీ నుండి 100 మంది కార్యకర్తలు జనసేన పార్టీలో బొలిశెట్టి శ్రీనివాస్ సేవా కార్యక్రమాలు జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలోకి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పరిమెళ్ళ గ్రామం స్వచ్ఛమైన పల్లెటూరు ఈ పల్లెటూరి కి సరైన త్రాగునీరు లేక డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక అనారోగ్యానికి పరిమెళ్ల గ్రామ ప్రజలు గురవుతున్నారు. త్రాగునీరు సమస్య, డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయడం మానేసి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సిద్ధం అనే కార్యక్రమాన్ని చేస్తున్నారు. మీరు దేనికి సిద్ధమని అని నేను అడుగుతున్నాను, ఈ నియోజక వర్గంలో సరైన రహదారి వేయలేదని మీరు సిద్ధమా ఈ నియోజకవర్గంలో త్రాగునీరు డ్రైనేజీ వ్యవస్థ సరిచేయని మీరు దేనికి సిద్ధమని అడుగుతున్నా, తాడేపల్లిగూడెంలో ఒక ఇల్లు కట్టాలంటే మీరు కమిషన్ తీసుకున్నందుకు సిద్ధమా ఒక షాపింగ్ మాల్ ఓపెన్ చేయాలంటే కమిషన్ తీసుకున్నందుకు సిద్ధమా? సిద్ధం అనే మాట మీ నోట రావడానికి మీకు సిగ్గుండాలి అని అడుగుతున్నా అన్నారు. మీరు సిద్ధం కాదు రాష్ట్ర ప్రజలు వైయస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీని జగన్మోహన్ రెడ్డిని ఉప ముఖ్యమంత్రి కమిషన్ను కొట్టు సత్యనారాయణ ఇంటికి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాను, ప్రజల సమస్యలు గాలికి వదిలేసి ఇసుక అమ్ముకుంటున్నారు, మట్టి అమ్ముకుంటున్నారు, లిక్కర్ అమ్ముకుంటున్నారు, ఇవి చాలక చెత్త పన్ను కేటాక్స్ విధించి ప్రజలను నాశనం చేస్తున్నారు. మీరు ఎన్ని సభలకు సిద్ధమైన ప్రజలు మాత్రం మిమ్మల్ని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాననీ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

# మూడోసారి మోడీ ప్రధాని కావడం తధ్యం

### - తపన చౌదరిని గెలిపించుకోవాలి : జబర్దస్త్ టీమ్ సందడి



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :**మండలంలోని మల్లుకుంట ,బొర్రం పాలెం, శ్రీరామవరం, టి నరసాపురం గ్రామాలలో జబర్దస్త్ టీమ్,సినీ గాయకులతో కూడిన బృందం బుధవారం పర్యటించి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి,తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి చేస్తున్న వివిధ సేవలను ప్రజలకు వివరిస్తూ బుధవారం ప్రచారం నిర్వహించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు కామెడీ షోతో సినీ గాయని గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలు పాడి స్థానిక ప్రజలను అలరించారు. ఈ సందర్భంగా సినీ గేయ రచయిత అనంత శ్రీ రామ్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి మోడీ ప్రధాని కావడం బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని, తపన ఫౌండేషన్ ద్వారా 16 ఏళ్లగా ఎన్నో సేవా కార్యక్రమాలు సొంత నిధులతో నిర్వహిస్తున్న బిజెపి నేత గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో ఏలూరు పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే మరింత అభివృద్ధి సాధించవచ్చును అన్నారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాసరావు, టి నరసాపురం మండలం అధ్యక్షులు మాలెంపాటి హరిబాబు, పోలవరం నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాంచనమాల తదితరులు పాల్గొన్నారు.

# విలువిద్య క్రీడాకారిణి యుక్తశ్రీని అభినందించిన సీఎం జగన్



**తాడేపల్లి /ఏలూరు,మేజర్‌న్యూస్ :**ఇటీవల జరిగిన 40వ సబ్ జూనియర్ నేషనల్ విలువిద్య (ఆర్చరీ) ఛాంపియన్ షిప్ పోటీల్లో 2 గోల్డ్, 1 బ్రోంజ్ మెడల్స్ సాధించిన దెందులూరు నియోజకవర్గానికి చెందిన కొండపావులూరి యుక్తశ్రీనిముఖ్యమంత్రివైఎస్ జగన్మోహన్ రెడ్డి అభినందించారు. బుధవారంక్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లి తను సాధించిన విజయాల గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా సీఎం యుక్తశ్రీ ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

భవిష్యత్తులో మరింతరాణించి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని సూచిస్తూ, ప్రభుత్వం తరపున అవసరమైన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ ఇంఛార్జ్ కారుమూరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగు కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్స్ డైరీ ఆవిష్కరణ



**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా గృహ నిర్మాణ శాఖ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగు కార్పొరేషన్ సహాయక ఇంజనీర్సు అసోసి యేషన్ ఎగ్జిక్యూటివ్ డైరీని బుధవారం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్,ఇన్చార్జి పిడి కానాల సంగీత్ మాధుర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల గృహ నిర్మాణాల లక్ష్యాలను సాధించుటలో అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా పని చేసి, మంచి ప్రగతి సాధించాలన్నారు. డైరీ ఆవిష్కరణలో ఇఇ బి.వెంకట రమణ,డిఇలు జి.పిచ్చియ్య, ఆర్.త్రిమూర్తులు,పి.వెంకటేశ్వర రావు, రాష్ట్ర హౌసింగు కార్పొరేషన్ కోశాధికారి డి.రామకృష్ణంరాజు, జెఏసి సభ్యులు కె.శ్రీనివాస్, పియస్ఆర్ ఆంజనేయులు, సహాయక ఇంజనీర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో చింతలపూడి ఎత్తిపోతల ప్రస్తావన లేదు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక శాఖా మంత్రి ప్రవేశపెట్టిన ఓటాన్ ఆకౌంటు బడ్జెట్ లో రైతులకు కౌలు రైతులకు కౌలు రైతులకు ఒరిగిందేమీ లేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కే శ్రీనివాస్ విమర్శించారు స్థానిక అన్య భవనంలో రాష్ట్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడారు జిల్లాకు మెట్ట ప్రాంత రైతులు ఎదురుచూస్తున్న చింతలపూడి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయింపు ప్రస్తావన లేకపోవడం దారుణమని విమర్శించారు. గత ఎన్నికల సమయంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ.30లక్షలు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు రైతులను ఆదుకోకపోవడం అన్యాయమన్నారు. కౌలు రైతులను ఆదుకున్నట్లుగా గొప్పగా బడ్జెట్ ప్రసంగంలో చెప్పినా ఆచరణలో చేసింది శూన్యమన్నారు.

# చంద్రబాబు బీసీల ద్రోహి

**- సామాజిక న్యాయం జగనన్నకే సాధ్యం**
**- ఎపి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తూ, ఇటీవల ఏలూరు,ఎంపీ అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి కారుమూరు నాగేశ్వరావు తనయుడు విద్యావేత్త కారుమూరి సునీల్ కుమార్‌ని,నరసాపురం ఎంపీ అభ్యర్థిగా బీసీ వర్గానికి చెందిన వైసిపి మహిళా నాయకురాలు గూడూరి ఉమాబాలని,రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ గూడూరు శ్రీనివాస్ ని ప్రకటించడం జరిగిందని ఎపి ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న తెలిపారు. పిఆర్‌సి ఫంక్షన్ హాల్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లడారు. పెంద్ర వీరన్న మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సరిగ్గా మాట్లాడకపోతే ప్రజల తగు బుద్ధి చెప్తారని, సీఎం జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర మంత్రులను విమర్శించే అర్హత చంద్రబాబుకు లేదని ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీల,పేదల ద్రోహి చంద్రబాబు నాయుడు అని ధ్వజమెత్తారు. ఆయన అధికారంలో ఉండగా ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ పేద వర్గాలకు తీవ్ర అన్యాయం చేసి అవమానించారని చైర్మన్ పెంద్ర వీరన్న అన్నారు. గతంలో బీసీ వర్గాలకు చెందిన మత్స్యకారులు విశాఖపట్నంలో చంద్రబాబుకు వినతిపత్రం ఇవ్వటానికి వెళ్తే వారి తోకల కత్తిరిస్తానని,నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారు చంద్రబాబును కలవడానికి ఏపీ సచివాలయానికి వెళ్తే వారి తోలు తీస్తామని,దళితులుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని అవమానపరిచిన చరిత్రను ఒకసారి గుర్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత తెలుగుదేశం, జనసేన, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని అన్నారు. నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా బిసి మహిళ గూడూరు బాలని ప్రకటించడం చాలా ఆనందంగా ఉందని చరిత్రలో మొట్టమొదటిసారిగా నరసాపురం నియోజకవర్గం ఎంపీ అభ్యర్థిగా బిసి మహిళకి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వకఅభినందనలుతెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంచార జాతర సంఘం సలహాదారు గంట వెంకన్న,భీమవరం మార్కెట్ డైరెక్టర్ సాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడికి సిఎం సహాయ నిధి నుండి లక్ష రూపాయలు చెక్కు అందజేత



ఏలూరు,మేజర్‌న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు గ్రామానికి చెందిన బద్ద వాసు తమ కుమారుడు శశాంత్ మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న దృశ్య,వైద్య ఖర్చులు కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దీనికి సంబంధించి బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి చేతుల మీదుగా లక్ష రూపాయలు చెక్కును శశాంత్ తల్లి ఇందిరకుఅందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమారుడు మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న దృశ్య వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహృదయంతో ముఖ్యమంత్రి సహాయ నిధి లక్ష రూపాయలు తమ బిడ్డకు మంజూరు చేయించడం ద్వారా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుండి విద్యుత్ సమస్యలపై అవగాహనా సదస్సులు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ,ఏలూరు సర్కిల్ పరిధిలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలలో అన్ని మండలాల్లో గల సెక్షన్ ఆఫీసుల యందు వ్యవసాయ శాఖ, ఏ.పి.ఇ.పి.డి.సి.యల్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారులు, రైతులతో 'అవగాహనా సదస్సును' 8వ తేదీన గురువారం నుండి నిర్వహించడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి.సాల్మన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుల యందు ఈ క్రింద తెల్పిన సలహాలు,సూచనలను పాటించాలన్నారు. క్రొత్త వ్యవసాయ,ఇతర విద్యుత్ సర్వీసుల కొరకు దరఖాస్తులను ఆయా గ్రామములకు సంబంధించిన గ్రామ సచివాలయములలో నమోదు చేసుకోవలెను. తదుపరి నిర్దేశింపబడిన ఎస్టిమేట్ ఛార్జీలను డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో మాత్రమే చెల్లించి తగిన రశీదును వెంటనే పొందాలని కోరారు. ఎవరైనా ఇతరత్రా సొమ్మును గాని, లంచంగా గాని అధిక సొమ్ములు అడిగిన ఎడల విద్యుత్ సమస్యల టోల్ ఫ్రీ నంబరు 1912 కు గాని,మీ దగ్గర లోని విద్యుత్ అధికారులకు గాని ఈ క్రింది అధికారికి గాని ఫోన్ చేసి తెలియజేయాలన్నారు.

### బుట్టాయగూడెం సొసైటీ అధ్యక్షులుగా కలగర నాని



బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ : బుట్టాయగూడెం సొసైటీ అధ్యక్షులుగా కలగర నాని బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆరేటి సత్యనారాయణ బాధ్యతలు నిర్వర్తించారు. కలగర నాని సన్న చిన్న కారు రైతులకు అనేక సేవలు అందించడంలోనూ రైతుల సమస్యలు పై పోరాడటంలోను ఎంతో కృషి చేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. రైతుల సమస్యలు తనకు తెలుసని రైతులకు రుణాలు అందించడంలోనూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడంలోనూ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అలాగే పార్టీ కోసం పనిచేసిన వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుంది అనడానికి తానే నిదర్శనం అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన అప్పటినుండి పార్టీ అభివృద్ధికి ఎంతో కష్టపడ్డానని ఆయన తెలియజేశారు. రేపాకుల చంద్రం, కోరం దుర్గారావు, చిట్టి రాజులు, దినేష్, అనుపోజు మురళి, నక్క శివాజీ, సొసైటీ అధికార సిబ్బంది రైతులు పలువురు నానిని అభినందించారు.

## కమిషనర్ గారు కాస్త చూడండి






**పాలకొల్లు ,మేజర్ న్యూస్:** పాలకొల్లులో సుందరంగా రోడ్డు మధ్యలో మొక్కలను వేశారు, ఎంతో ఆహ్లాదకరంగా ఉండే ఈ మొక్కలు నీరు లేక ఎండిపోతున్నాయి, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ మొక్కలను గత ప్రభుత్వంలో సుందరంగా చేశారు, మున్సిపాలిటీ కాంట్రాక్టర్కు నీరు వేసి పెంచే బాధ్యతను అప్పగించారు, సదరు కాంట్రాక్టర్ నీరు పోయడం లేదని, ఎండకు మాడిపోతున్నాయని వృక్ష ప్రేమికులు వాపోతున్నారు, మున్సిపల్ కమిషనర్ స్పందించి వీటి బాధ్యతను తీసుకోవాలని పలువురు కోరుతున్నారు,

## పేకాట శిబిరంపై దాడి: ఐదుగురి అరెస్ట్

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** మండలంలోని సిర్రి వారి గూడెం గ్రామ శివారులో పేకాట శిబిరం పై పోలీసుల దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.5900 నగదు,52 పేక ముక్కలు స్వాధీనం తీసుకొని వారిపై కేసు నమోదు చేశామని ఎస్.ఐ వి.చంద్ర శేఖర్ తెలిపారు.

### ఏలూరు డిఇఓగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.అబ్రహాం



ఏలూరు,మేజర్‌న్యూస్ :ఏలూరు జిల్లా విద్యాశాఖాధికారిగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఎస్.అబ్రహాం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ డిఇఒ ఎస్. అబ్రహాం ను అభినందించారు.

## పేదవాడి బ్రతుకు మారాలంటే ప్రభుత్వ భూములు పంచాల్సిందే

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్**



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం కపర్ది భవనంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం సంఘం అధ్యక్షుడు కలిశెట్టి వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు లు విచ్చేశారు. ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ పేదవాడి బ్రతుకు మారాలంటే ప్రభుత్వ భూములు పంచాల్సిందే అన్నారు. తూతూ మంత్రంగా ఎన్నికల మేనిఫెస్టోల తో ప్రజలను మోసం చేయలేరని, ఈ రాష్ట్రంలో పేదవాడికి భూ పంపిణీ చేయడానికి దాదాపు 30 లక్షల ఎకరాల భూములు అనుకూలంగా ఉన్నాయన్నారు. వై య స్ రాజశేఖర్ రెడ్డి తనయుడు జగన్మోహన్ రెడ్డి అయితేనే తన తండ్రి పథకాలను అమలు చేయగలడని ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే,జగన్ మాత్రం వాటిని విస్మరించారన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలను మభ్య పెట్టలేరన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరు కారుస్తుందన్నారు, మహిళలకు సంఘంలో భాగస్తులను చేసి తగిన గుర్తింపు నివ్వాలన్నారు. బి కె ఎమ్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కలింగ లక్ష్మణరావు గత పోరాట కార్యక్రమాల రిపోర్టును ప్రవేశపెట్టగా, సభ్యులందరూ ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ప్రజానాట్యమండలి సబ్ కమిటీ కన్వీనర్ టీవీఎస్ రాజు,సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, సనపల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

**- నగర మేయర్ షేక్ మోర్జాన్ పెదబాబు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజలు సొంత గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు పొందాడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన మహా యజ్ఞమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని ఏలూరు నగర మేయర్ షేక్ మోర్జాన్ పెదబాబు తెలిపారు. ఫేజ్-2 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం తంగళ్ళమూడిలోని అర్బన్ హెల్త్ సెంటర్ (యుపిహెచ్‌సి) వద్ద ఎంఆర్‌సి కాలనీ సచివాలయ పరిధిలోని ప్రజలకు స్పెషలిస్ట్ డాక్టర్లచే మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపును ప్రారంభించిన మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఫేజ్-1, గత ఏడాది నవంబర్ నెలలో పూర్తయిందన్నారు. పేజ్-2 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈ సంవత్సరం జనవరి 1వ తేదీ నుండి ప్రతి గ్రామ,వార్డు సచివాలయ పరిధిలో ప్రారంభమైనట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష -1ఫేజ్,2-ఫేజ్ లో ఇప్పటివరకు 92 మంది డాక్టర్లు, 64 మంది స్పెషలిస్ట్ డాక్టర్లచే, 11,700 మందికి ఓపి నిర్వహించారన్నారు. 3 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశీ శ్రీనివాస్ లక్ష్మీ శారద, నూకపెయ్యి సుధీర్ బాబు,కో ఆప్షన్ సభ్యులు ఎస్‌ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్లు దేవరకొండ శ్రీను, నున్నా స్వాతి శ్రీదేవి, కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, అదనపు కమిషనర్ జి చంద్రయ్య, హెల్త్ సెక్షన్ సూపర్డెంట్ శరాజద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా**

**బుట్టాయిగూడెం :మేజర్ న్యూస్ :**పాత్రికేయుల పై దౌర్జన్యాల్ని అరికట్టాలని బుట్టాయిగూడెం మండల ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. చింతలపూడి లోని రా కదిలిరా సభలో దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తన అనుచరులతో కలిసి జంగారెడ్డిగూడెం కు చెందిన సీనియర్ పాత్రికేయులు శంకర్రావు, రమణ రావుల ఫోన్లు లాక్కోవడం, వారిపై దౌర్జన్యం చేయడం బాధాకర విషయమని అన్నారు. పాత్రికేయులపై రోజురోజుకు దారులు జరుగుతున్నాయని దాడి చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి పాత్రికేయులకు రక్షణ కల్పించాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం బాధాకరమన్నారు. పాత్రికేయులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కోడూరి ఆనంద్, జక్కుల దాసు, మధ్యాహ్నపు శ్రీనివాస్, కడలి గాంధీ, మద్రి రమేష్, నిట్టా రవి, గంజి మధు, నూకల క్రాంతి కుమార్, పాముల మురళి, కారం భాస్కర్, తలారి దాసు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీతోనే బీసీలకు రాజ్యాధికారం



**టిడిపి ఇన్చార్జ్ ముద్దరబోయిన**

**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:**తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు రాజ్యాధికారం వచ్చిందదని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధి ఎస్ఏ పేట గ్రామంలో బుధవారం బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న ముద్దరబోయిన ఇంటింటికి తిరుగుతూ టిడిపి మినీ మేనిఫెస్టో లోని పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన మాట్లాడుతూ దొరల పెత్తనం కొనసాగుతున్న కాలంలో మహానుభావుడు ఎన్టీఆర్ టిడిపి ని స్థాపించి,బడుగు, బలహీన వర్గాలను రాజకీయాలలోకి ప్రోత్సహించి, ఆయన పిలుపుతో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ఎంతోమంది బలహీనవర్గాలకు చెందిన వారు నాయకులుగా ఎదిగారని, అందులో నేను సైతం టిడిపిలో అంచలంచలుగా ఎదుగుతూ వచ్చానని తెలిపారు. నూజివీడు నియోజకవర్గం నుంచి మొత్తం రెండు సార్లు తలబడ్డానని,చాలా తక్కువ ఓట్లతో ఓటమిపాలైన ఇతర పార్టీ నాయకుల్లా వెనుదిరగలేదని, ఇక్కడే ఇల్లు కట్టుకొని సహాయం కోరిన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ, నిరంతరం ప్రజాసేవ లోనే ఉన్నానని,తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా నేను గెలవకపోయినా, సీఎం రిలీఫ్ ఫండ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధులతో రహదారుల అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ ద్వారా వందలాది మందికి ఉపాధి,ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. అయితే రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం పార్టీ అభివృద్ధి పనులను మధ్యలోనే నిలిపివేశారని,అయినా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నేను ఏ మాత్రం వెనుతిరగలేదని, వైసిపి గాలిలో మరోసారి ఓటమిపాలైన నూజివీడు ప్రజానీకం నా వాళ్ళు అని,ప్రజా సమస్యలపై పోరాటంలో టిడిపి పిలుపునిచ్చిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి, బాదుడే బాదుడు, మన ఇంటికి మన ముద్దరబోయిన వంటి కార్యక్రమాలతో ప్రతి ఇంటిలో మన ముద్దరబోయిన అనేలా మమేకమయ్యానని,ఇలాంటి పరిస్థితుల్లో తిరిగి దొరలు తొడగొట్టి సవాళ్లు విసురుతున్నారు. బీసీలు అంటే అంత అలుసా, బీసీల ప్రాబల్యం ఏంటో చూస్తారా? చేతివృత్తులు, కుల వృత్తులు చేసుకునే వారంటే అలుసా,సవాళ్లకు ప్రతి సవాల్ తొడ కొట్టడం కాదు, బరిలో నిలిచి మళ్ళీ అనేలా పోటికి నేను సిద్ధంగా ఉన్నానని, మన అనేలా ప్రతి బిసికి అండగా నేను పోటీకి సై అంటున్నానని,నూజివీడు నియోజకవర్గ ప్రజలు ఈసారైనా ఆశీర్వదిస్తారని కోరుకుంటు న్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు రైతు మాజీ అధ్యక్షులు చిట్టినేని శివరామకృష్ణ,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొండ మంగయ్య, మండల పార్టీ అధ్యక్షులు మల్లవల్లి కోటేశ్వరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఒరుగు పంగిడయ్య, పామర్తి రామ కోటేశ్వరావు, గ్రామసర్పంచ్, యూనిట్ ఇన్చార్జి నీలపాల రమేష్,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాణ కార్యదర్శి నల్లమోతు రమేష్ గోళ్ల రాజు,మండల వాణిజ్య సెల్ నాయకులు మదుపల్లి గోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ జన్యవల రాజశేఖర్ నక్కనబోయిన సాంబశివరావు గారు, బత్తుల సాంబి రెడ్డి గారు, ఆగిరిపల్లి గ్రామ సర్పంచ్ విక్టర్ బాబు , పామర్తి నరసయ్య,మాజీ జడ్పీటీసీ గంప నాగరాజు, అమ్మవారిగూడెం గ్రామ సర్పంచ్ జలసూత్రం కొండలరావు, చొప్పరమెట్ల గ్రామ సర్పంచ్ కూరాకుల సాంబశివరావు, మాజీ ఎంపీటీసీ అప్పికట్ల నాగేశ్వరావు తదితర నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆదిత్య విద్యార్థినికి నర్తన కేలి నంది పురస్కారం





**ఏలూరు విద్యా విభాగం, మేజర్ న్యూస్:**దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ద్రాక్షారామ భీమేశ్వర దేవస్థానంలో నిర్వహించిన నిత్య ప్రదర్శనలో ఏలూరు ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థిని భూపాల జాహ్నవికి నర్తన కేలి నంది పురస్కారం లభించిందని ఏలూరు ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి. వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. విజేతకు జ్ఞాపక ప్రశంస పత్రాన్ని బహుకరించరని ఆయన పేర్కొన్నారు. జాహ్నవిని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్ శేషారెడ్డి, సెక్రటరీ సుగుణ రెడ్డి ,అకాడమిక్ కోఆర్డినేటర్ నాయుడు అభినందించారు.

## వాటర్ ట్యాంకర్‌ను ప్రారంభించిన మేయర్ నూర్జహాన్



**ఏలూరు కార్పొరేషన్,మేజర్ న్యూస్:**ఏలూరు స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో 35 లక్షల రూపాయలతో ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కు నూతనంగా కొనుగోలు చేసిన ట్వింక్లర్ వాటర్ ట్యాంకర్ ను నగరపాలక సంస్థ మేయర్ నూర్జహాన్ పెద్దబాబు బుధవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ ,డిప్యూటీ మేయర్లు, వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగురాలికి ల్యాప్ టాప్ అందజేత




**ఏలూరు,మేజర్‌న్యూస్:** చెవిటి, మూగ దివ్యంగురాలైన బి.కాం. మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న మేలే లీలాంబిక విద్యార్థినికి బుధవారం ఏలూరు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాకడ మణి ల్యాప్‌టాప్ ను అందజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులైన విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ల్యాప్‌టాప్ సౌకర్యం కల్పించిందని ఇందులో బాగంగా పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం వర్జేడు గ్రామానికి చెందిన మేలే లీలాంబికకు ల్యాప్‌టాప్ అందించడం జరిగిందని, ఆమె విద్యకు ల్యాప్ టాప్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఏడి తెలిపారు.

# నేడు వైఎస్ షర్మిల దెందులూరు నియోజకవర్గంలో పర్యటన



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** 8వ తేదీన గురువారం సాయంత్రం 4 గంటలకు ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం ఇంచార్జ్ డివిఆర్ కే చౌదరి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి పర్యటిస్తారని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. నేషనల్ హైవే 5. సత్యనారాయణపురం క్రాస్ రోడ్ నుండి ఉంద్రాజవరం గ్రామం మీదుగా రోడ్ షోగా వెళ్లి పోతునూరు గ్రామం గాంధీ బొమ్మ సెంటర్ నందు బహిరంగ సభ జరుగుతుంది ఈ సభకు ముఖ్యఅతిథిగా డాక్టర్ కేవీపీ రామచంద్ర రావు సిడబ్ల్యుసి సభ్యులు ఎన్ రఘువీరా రెడ్డి,కొప్పుల రాజు,సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్దరాజు,నరసాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు కనుమూరు బాపిరాజు,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుందర పద్మశ్రీ ,ఆంధ్రప్రదేశ్ కిసాన్ సెల్ చైర్మన్‌లీ జెట్టి గురునాథ్ రావు తదితరులు హాజరవుతారని పార్టీ పేర్కొంది.

# శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి హుండీ లెక్కింపు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థానం నందు బుధవారం హుండీ లెక్కింపు చేశారు, ఒక సంవత్సరానికి 1, 55, 181 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం మేనేజర్ పి.టి గోవిందరావు తెలిపారు, భీమవరం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వి. వెంకటేశ్వరరావు సమక్షంలో లెక్కింపు జరిగింది, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ జవ్వాజి పానకాలు, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం ఏ మేరకు జరిగిందనే వివరాలతో రావాలి

**- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిటి రామయ్య**



**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే సభ్యులు తాము గత సమావేశంలో లేవనెత్తిన సమస్యల పరిష్కారం ఏ మేరకు జరిగిందన్న విషయాలతో ప్రస్తుత సమావేశానికి హాజరు కావాలని భీమడోలు మండల పరిషత్ అధ్యక్షులు కనమాల రామయ్య కోరారు. వీటిపై విచారణ జరిపి సమస్యల త్వరితగతిన పరిష్కరించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. భీమడోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం మండల పరిషత్ అధ్యక్షులు అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశంలో తొలుత భీమడోలు మండల పరిషత్ అధ్యక్షులు,జడ్పిటిసి సభ్యులు తుమ్మగుంట భవాని రంగ, భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.స్వర్ణలత, భీమడోలు తహసిల్దార్ జి వరాహలయ్య విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈనెల 9వ తేదీ నిర్వహించే నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ గోడపత్రికలను ఆవిష్కరించారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆరోజు పంపిణీ చేయవలసిన నులిపురుగు నివారణ మాత్రలను అందజేశారు.అనంతరం కొనసాగిన సర్వసభ్య సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు మాట్లాడుతూ, వచ్చే ఆర్థిక సంవత్సరపు మండల బడ్జెట్ తయారీలో భాగంగా ఒక్కొక్క ఎంపి టిసి పరిధిలో 5లక్షల రూపాయల వరకు విలువ గల పనుల కేటాయింపుకు అవకాశం ఉందన్నారు. ట్రాన్స్ కో భీమడోలు సహాయ ఇంజనీర్ రామస్వామి,భీమడోలు ఎంపిటిసి ముళ్లగిరి జాన్సన్,కో ఆప్షన్ సభ్యులు షేక్ ఆజం,గ్రామీణ నీటి సరఫరా సంస్థ భీమడోలు ఎ.ఇ.రామారావు,గృహ నిర్మాణ సంస్థ భీమడోలు ఇన్చార్జి ఎ.ఇ.వెంకటేశ్వరరావు,వ్యవసాయ అధికారి ఉషారాణి,ఎ.ఎం.సి చైర్ పర్సన్ ఇంజేటి నీలిమ జూనియర్ ,మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు దోకల వాసంతి, రైతు సలహా మండలి మండల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**పట్టణ అధ్యక్షులు కొలుకులూరు అర్జున్ రావు**

**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పట్టణంలో వార్డువార్డుకి కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొలుపులు అర్జున్ రావు బుధవారం ఇంటింటికి తిరిగారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హెూదా, రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడేది ఒక కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు, ఇంటింటికి కరపత్రాలు పంచారు, ఈ కార్యక్రమంలో యలమర్తి మోహన్రావు, బద్ద ఆనందరావు ఇదా సాయికిరణ్ గోడపాటి సామ్యూల్ బాదం అంతర్వేది తదితరులు పాల్గొన్నారు,

# రేషన్ బియ్యం పట్టివేత



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలో పోలీసులకు పట్టుబడిన పిడిఎస్ బియ్యం పై బుధవారం లక్కవరం ఎస్సై సుధీర్ కేసు నమోదు చేశారు. బియ్యం బస్తాలను జంగారెడ్డిగూడెం రెవెన్యూ సివిల్ సప్లై అధికారులకు గ్రామ పెద్దల సమక్షంలో అప్పగించారు.

# రైతులు కిసాన్ క్రెడిట్ కార్డును సద్వినియోగం చేసుకోవాలి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న కిసాన్ క్రెడిట్ కార్డు సేవలను రైతులు వినియోగించుకోవాలని శాఖ భీమడోలు సహాయ సంచాలకులు డాక్టర్ ఇక్కుర్తి సాయి రమేష్ కోరారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, కిసాన్ క్రెడిట్ కార్డుదారులు లకు సివిల్ స్కోర్ ఆధారంగా రుణాలు లభిస్తాయన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న 3 సంవత్సరాల పాటు కాలవ్యవధి గల పశువుల భీమా పథకంలో భాగంగా నష్టపరిహారం చెల్లించేందుకు భీమడోలు కార్యాలయానికి 10 లక్షల రూపాయలు రాగా ఇంతవరకు 6 లక్షల రూపాయలు చెల్లింపు జరిగాయన్నారు. దరఖాస్తుదారులను తెల్ల కార్డు కలిగి ఉండాలన్నారు.5 పశువుల వరకు పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు .వీటికి అదనంగా పశు నష్ట పథకం కార్యక్రమంలో భాగంగా భీమడోలు మండలానికి 3.25 కోట్ల రూపాయలు మంజూరు కాగా, 60 లక్షల రూపాయల చెల్లింపులు జరిగాయన్నారు. ఆసక్తి,అర్హత గల లబ్ధిదారుల దీనికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పశువుల షెడ్డు నిర్మాణానికి చెల్లించవలసిన పెండింగ్ బిల్లుల కోసం తగు మొత్తాలు మంజూరయ్యాయని అర్హులైన లబ్ధిదారులు స్థానిక కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

# కూలీ కొడుకు కలెక్టర్ అవ్వాలంటే వైసీపీ ప్రభుత్వం వల్లే సాధ్యం

**పాలకొల్లు ఇన్చార్జి గుడాల గోపి**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** వైసిపి పార్టీ కార్యాలయంలో 17వ వార్డు నుండి 24 వార్డుల స్వయం సహాయక సంఘాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం బుధవారం గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళా సాధికారతి అభ్యున్నతి తోడ్పడుతూ పాలకొల్లు పట్టణం లో వైస్సార్ ఆసరా 4విడతలు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీలకు 0 వడ్డీ 3విడతలు జగనన్న చేయూత 2,117మంది 3 విడతలు కాపు నేస్తం 3విడతలు అమ్మఒడి 3 విడతలు పేదలందరికీ టిడ్కో హౌసెస్ 6114 మంది లబ్ధిదారులకు అందజేశారని, 2500 మంది కి ఇళ్ల స్థలాలను ఇచ్చారని, 2024 ఎన్నికల్లో వైసీపీని గెలిపించుకుంటే ఇంతకంటే ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సాలా దేవి నరసయ్య, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ. ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్షియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వనం కల్యాణి , పాలకొల్లు పట్టణం అధ్యక్షులు చందక సత్తిబాబు , , రాష్ట్ర మహిళా సెక్రెటరీ మద్దా చంద్రకళ ,రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ కర్రా జయ సరిత జిల్లా జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ పేచ్చేటి కృష్ణజీ, పాలకొల్లు టౌన్ వార్డ్ ఇంచార్చులు గవర్నమెంట్ బోర్డు మెంబర్స్ దేవస్థానం చైర్మనులు పాల్గొన్నారు,

# మహిళలకు అండగా చంద్రన్న మహిళా శక్తి

**మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**





**దెందులూరు,మేజర్‌న్యూస్ :** అవివేకంతో జగన్ అమలు చేస్తున్న విధానాల వల్ల పేదల కుటుంబాలు సర్వ నాశనం అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దెందులూరు మండలం సోమవరప్పాడు పంచాయితీ పరిధిలోని ఐ.టి.ఐ కాలేజ్ రోడ్డు,ఆర్టీసీ కాలనీల్లో బుధవారం జరిగిన బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాల విశిష్టతను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ“రాష్ట్రంలో ఏరులై పారుతున్న కల్తీ సారా, కల్తీ మద్యం తాగి ఎన్నో పేద కుటుంబాలు సర్వ నాశనం అయ్యాయని, కనీసం కరెంట్ ధరలు పెంచుతున్నట్టు ప్రజలకు ఏనాడు చెప్పకుండానే జగన్ 8సార్లు రేట్లు పెంచారని అన్నారు.మరో 2నెలల్లో ఈ నియంత పాలన పోయి, టిడిపి జనసేన కూటమి అధికారంలోకి వచ్చి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. చంద్రన్న ప్రవేశ పెట్టిన మహిళాశక్తి పథకం ద్వారా మహిళలకు అన్ని విధాలా అండగా ఉంటామని అన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతూ ఉంటే వారు అందరికి ఏడాదికి రూ.15,000- చొప్పున ప్రతి బిడ్డకు అందిస్తామని, అలాగే 18సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ.1500/- ఇచ్చి వారికి ఒక అన్నగా, తండ్రిగా అండగా ఉంటామని అన్నారు.అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. ఇవే కాకుండా మహిళలకు సంక్షేమంతో పాటు రక్షణ కూడా కల్పిస్తామని, రాబోయే ఎన్నికల్లో మహిళలంతా టిడిపి జనసేన కూటమికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని చింతమనేని ప్రభాకర్ కోరారు.

ఈ కార్యక్రమంలో దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి మిల్లు బాబు, క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పే రంగారావు, ఏలూరు పార్లమెంట్ సెక్రటరీ మోరు శ్రావణి, మాజీ ఎంపీటీసీ అల్లు జ్యోతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, గ్రామ తెలుగుదేశం యువ నాయకులు మాగంటి గిరిధర్, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, నియోజకవర్గ ఎన్నికల కోర్డినేటర్ ఇప్పిలి వెంకటేస్వరావ్, మాజీ జడ్పీటీసీ గారపాటి రామసీతా, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మహేష్ యాదవ్, కొనకళ్ల శివమణి గౌడ్, సురేష్, సహా పలువురు టిడిపి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జ్లు, యూనిట్ ఇన్చార్జ్లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీలను తక్షణమే అమలు చేయాలి




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏలూరు ఆర్ఆర్ పేట సర్వీస్ రిజర్వాయర్ 2 వద్ద ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగ సిబ్బంది బుధవారం మస్టర్ టైంలో నిరసన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఏలూరు ఏరియా కార్యదర్శి,ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ.అప్పలరాజు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బందికి సంక్రాంతి సందర్భంగా ఒక్కొక్కరికి 1000 రూపాయలు బహుమతి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తానని ఇచ్చిన జీవోని తక్షణమే అమలు చేయాలని అందరికీ 1000 రూపాయలు చొప్పున చెల్లించాలని ఆయన కోరారు. డిసెంబరు నెలలో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తే సమ్మె కాలానికి వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని తక్షణమే సమ్మె కాల వేతనాలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కిల్డ్ సెమిస్కిల్డ్ అన్ స్కిల్డ్ కేటగిరీని గుర్తించి వాళ్ళందరికీ ఆయా స్థాయిల్లో వేతనాలు పెంచాలని అప్పలరాజు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు రాష్ట్ర మంత్రివర్గం ఇచ్చిన హామీని అమలు చేయని కారణంగా ఈ నెల 8వ తేదీన ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమావేశం విజయవాడలో జరుపుకొని భవిష్యత్తు కార్యాచరణని నిర్ధారిస్తామని ఆయన తెలిపారు.

నిరసన కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి బి నారాయణరావు యూనియన్ జాయింట్ సెక్రెటరీ ఎస్ ఎం ఈ సుబ్బారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి వెంకటేశ్వర రావు,నారా శ్రీను,డి అప్పారావు, కె శ్రీనివాసరావు,డి దుర్గాప్రసాద్, రవి,కనకరాజు,కెవి రామయ్య,సిహెచ్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన సదస్సు





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రం న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ ఏలూరు పరిధిలోని గ్రామ సచివాలయం సెక్రటరీలు వీఆర్వోలతో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడం,వివాహాల రిజిస్ట్రేషన్ చట్టాలపై అవగాహన సదస్సును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జనన,మరణ తేదీలను సంబంధిత కార్యాలయము నందు నమోదు చేసుకుని ధ్రువీకరణ పత్రాలను పొందాలని లేనిచో భవిష్యత్తు నందు సమస్యలు తలెత్తుతాయని ఒక శిశువు జన్మించిన వెంటనే సంబంధిత కార్యాలయంలో జనన తేదీలను నమోదు చేసుకోవాలని తద్వారా పాఠశాలల ప్రవేశ సమయంలో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో విదేశాలకు పాస్పోర్టు దరఖాస్తు చేసే సమయంలో అలాగే ప్రభుత్వ పథకాలను పొందడంలో ఉపయోగపడతాయని అలాగే మరణ నమోదు చేసుకోవడం ద్వారా తమ వారసులకు ఏవైనా ఆస్తుల బదిలీ విషయములో మొదలైన వాటికి తప్పనిసరిగా అవసరం అవుతుందని కావున దీనిపైన సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కలిగించి వారికి సకాలంలో ఈ జనన,మరణ ధ్రువపత్రాలను జారీ చేయవలసిందిగా సూచించారు.

ప్రతి వ్యక్తి తమ వివాహాలను సంబంధిత కార్యాలయం నమోదు చేసుకోవాలని రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో కాకుండా దగ్గర్లోని మునిసిపాలిటీలలో పంచాయతీ ఆఫీసులలో తగిన ధ్రువపత్రాలను సమర్పించి వివాహాల నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ చట్టాల పైన కూలంకషంగా వివరించడం జరిగిందని తెలియజేశారు. పర్మినెంట్ లోకాదాలత్ చైర్పర్సన్ మేరీ గ్రేస్ కుమారి మాట్లాడుతూ వివిధ పంచాయితీలలో పేరుకొని పోయిన బకాయిలను పర్మినెంట్ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించకోవచ్చుని, కావున బకాయిల వసూలు అవసరమైన పక్షంలో ప్రజా ప్రయోజన శాశ్వత సేవల లోక్ అదాలత్ ను ఆశ్రయించ వచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మున్సిపల్ ఎడిషనల్ కమిషనర్ జి చంద్రయ్య ప్యానల్ లాయర్ కూనా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మహెూన్నత త్యాగమూర్తి మాత రమాబాయి



**ఏలూరు, మేజర్ న్యూస్:**భారత దేశంలో సమానత్వం కోసం, సమన్యాయం కోసం ఎన్నో త్యాగాలు చేసిన అంబేద్కర్ వెనుక వారి సతీమణి రమాబాయి మహెూన్నత త్యాగాలు ఉన్నాయని బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఉద్ఘాటించారు.

రమాబాయి జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథి, ప్రముఖ సంఘ సేవకులు, బహుజన నాయకులు మేతర అజయ్ బాబు మాట్లాడుతూ గొప్ప గొప్ప మహనీయుల జీవిత చరిత్రలను చదవడమే కాకుండా అధ్యయనం చేయడం దేశానికి సేవ చేయడం లాంటిది అన్నారు.బోఫ్ కార్మిక విభాగం జాతీయ అధ్యక్షుడు దేవరపల్లి రత్నబాబు మాట్లాడుతూ సమకాలిన పరిస్థితుల్లో సమాజాన్ని ప్రభావితం చేయగలిగే ప్రతి ఒక్కరితో బహుజనులు పరిచయాలు కలిగి ఉండాలని సూచించారు. బహుజన భారత్ చారిటీ సర్వీస్ ట్రెజరర్ పేరియర్ అంబేద్కర్ పూలే మాట్లాడుతూ బాబాసాహెబ్ విదేశాల్లో చదువుకునే రోజుల్లో రమాబాయి పిడకలు తయారుచేసి వాటిని అమ్మి ఆయనకు డబ్బు పంపేవారని తెలిపారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు అలుగుల సాయిరాజు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజం కోసం నిరంతరం వివిధ రూపాల్లో ఉద్యమిస్తున్న క్రమంలో తన భార్య వెలకట్టలేని స్థాయిలో అండగా నిలబడి ప్రోత్సహించే వారని గుర్తు చేశారు. సంఘ సేవకులు ఉద్దవల్లి కిషోర్ మాట్లాడుతూ అంబేద్కర్ దంపతులకు కలిగిన ఐదుగురు పిల్లలలో నలుగురిని కోల్పోయినప్పటికీ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా అంబేద్కర్ మనోవేధనను తగ్గించి దేశ ప్రజల లక్ష్యం వైపు వారిని నడిపించారు.దేశంలో మహిళలందరూ రమాబాయి కృషిని స్ఫూర్తిగా తీసుకొని వారి ఇళ్లల్లో పురుషులను సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే విధంగా ప్రోత్సహించాలని మహిళా నాయకులు యలుబూడి సత్య భారతి, గోపిరెడ్డి దుర్గ హితవు పలికారు.జయంతి వేడుకల్లో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ చందు, బొబ్బిలి నటరాజ్, కర్రే అంబేద్కర్, మానుపాటి వసంత్, సుశాంత్, స్నేహిత్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన రెవెన్యూ అసోసియేషన్ నేత రమేష్ కుమార్



**ఏలూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసి (ఏపీ ఆర్ఎస్ఏ)రాష్ట్రా జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా బుధవారం నాడు కె.రమేష్ కుమార్ ఏలూరు జిల్లా కలెక్టర్ వి. ప్రసన్న వెంకటేష్ , జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణితో పాటు జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్పమణినీ మర్యాదపూర్వకముగా కలవడం జరిగింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్( ఏపీ ఆర్ఎస్ఏ) రాష్ట్రా జనరల్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా కె.రమేష్ కుమార్‌కు ఏలూరు జిల్లా కలెక్టర్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలియజేసారు.

# టీకాలతో చిన్నారులకు ఆరోగ్యం



**పెదవేగి, మేజర్ న్యూస్:** చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు టీకాలు దోహదపడతాయని పెదవేగి ఏఎన్ఎం జి.మౌనిక అన్నారు. వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా పెదవేగితోపాటు పలు గ్రామాల్లో బుధవారం ఐదేళ్ళలోపు చిన్నారులకు టీకాలతో పాటు గర్భవతులకు ధనుర్వాతం రాకుండా టీటీ ఇంజక్షన్లు చేశారు. ఈ సం దర్భంగా పెదవేగిలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మౌనిక మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య సంరక్షణ తల్లులపై ఆధారపడి ఉంటుందన్నారు. చిన్నారులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, అప్పుడే వారి ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కృ ష్ణవేణి, మల్లిక, ఆశా కార్యకర్తలు తులసి, వల్లి, కృష్ణకుమారి, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.

# పట్టణంలో జగనన్న ఆరోగ్య సురక్ష



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పురపాలక సంగం పరిధిలోని.వలవల వారి విధి సచివాలయం లో 14.15 వార్డులకు గాను జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 హెల్త్ క్యాంపు బుధవారం ప్రారంభించారు. ఈకార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోమోకా రాజు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు, డాక్టర్ మోహన సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ స్టడీ సర్కిల్ ఆకస్మిక తనిఖీ



ఏలూరు,మేజర్ న్యూస్:బి.సి. సంక్షేమ శాఖ, డైరెక్టర్ జె. శివ శ్రీనివాసు,డైరెక్టర్,జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి బుదవారం ఏలూరు అంబేద్కర్ నగర్‌లో ఉన్న బి.సి.స్టడీ సర్కిల్‌ను, ఆకస్మిక తనిఖీ చేసి చేశారు.గ్రూప్-IIపోటీ పరీక్షలకు హాజరగు విధ్యార్డుల యొక్క విద్యా బోధన, మాక్ టెస్టులు సబ్జెక్టుల వారీగా సాధించిన మార్కుల వివరాలు పరిశీలించారు. ప్రభుత్వము అందిస్తున్న ఈ ఉచిత కోచింగ్ ను ఉపయోగించుకొని ప్రతి రోజు టైమ్ టేబల్ సబ్జెక్టుల వారీగా కేటాయించుకొని పట్టుదలతో చదవి విజయం సాదించాలని విధ్యార్డులకు సూచించారు. స్టడీ సర్కిల్ లోని లైబ్రరిని సందర్శించి గ్రూప్-II ప్రిలిమ్స్ పరీక్షకు సంబందించిన స్టడీ మెటీరియల్‌ను పరిశీలించారు. గ్రూప్-II ప్రిలిమ్స్ పరీక్షకు సన్నదమవుతున్న ప్రతి విధ్యార్ధి తప్పనిసరిగా లైబ్రరిలో ఉన్న స్టడీ మెటీరీయల్‌ను వినియోగించుకోవాలన్నారు. ప్రతివిధ్యార్ధికస్టపడి చదివి గ్రూప్-II ప్రేలింస్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఏలూరు బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆర్.వి. నాగరాణి పాల్గొన్నారు.